

ఖిలావరంగల్: తూర్పుకోటలో మాట్లాడుతున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్



రంగశాయిపేటలో మాట్లాడుతున్న మేయర్ గుండు సుధారాణి



రంగశాయిపేటలో దహనమవుతున్న రావణప్రతిమ

# ఉత్సాహంగా దసరా వేడుకలు

- **నియోజకవర్గంలో ఘనంగా దసరా ఉత్సవాలు**
- **హాజరైన శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్, ఎంపీ దయాకర్, మేయర్**

ఖిలావరంగల్/కరీమాబాద్/గిర్మాజీపేట, అక్టోబర్ 24: చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి వేడుకలను సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఖిలా వరంగల్‌లోని మట్టికోట తూర్పు ద్వారం వద్ద రావణవధను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను అలరించాయి. శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేయగా, 30 మందికి కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. మధ్యకోటలోని స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయం, తూర్పుకోటలోని పోచమ్మ గుడిలో శమీ పూజ నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సంగరబోయిన విజయ్, ఇన్‌చార్జి బిల్ల రవి, శంభునిగుడి చైర్మన్ వాసు, వనపర్తి కరుణాకర్, గన్నారపు రమేశ్, అర్సం రాంబాబు, ఉమేశ్ పాల్గొన్నారు. 35వ డివిజన్ పుప్పాలగుట్టలో జరిగిన విజయదశమి వేడుకలకు శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్యే నరేందర్ హాజరయ్యారు. 34వ డివిజన్‌లో జరిగిన దుర్గామాత పూజల్లో ఎమ్మెల్యే నరేందర్, కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి పాల్గొన్నారు. రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణవధను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ గుండు సుధారాణి హాజరై మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమికి ప్రతీక అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, ముఖ్య సలహాదారులు ముత్తినేని రామ్మూర్తి, మండల లక్ష్మయ్య, పోతు దర్శనం, నాయిని అశోక్, బీవీ రామకృష్ణప్రసాద్, చిమ్మని చంద్రమౌళి, మడుపోజు రామ్మూర్తి, ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, వలుపదాసు రాజశేఖర్, కోట శ్రీధర్‌కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి పాకాల మనోహర్, కార్యదర్శులు కంచ రమేష్, బజ్జూరి వీరేశం, పస్తం భిక్షపతి, వంగరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎలుగు అశోక్, గుండు నవీన్, కత్తెరపల్లి వేణు, ఆడెపు రఘు, దేవునూరి వెంకటేశ్వర్లు, అల్లం వీరస్వామి పాల్గొన్నారు. 39వ డివిజన్ విద్యానగర్ కాలనీలో అచ్చ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో శమీ పూజ నిర్వహించారు. ఆకారపువారి గుడి ప్రధానార్చకుడు లంకా శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రాంగణంలో ఆలయ ఫౌండర్, ట్రస్టీ ఆకారపు హరీశ్‌కుమార్ జమ్మి పూజ చేశారు.

**వైభవంగా దసరా ఉత్సవాలు**

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ/వరంగల్‌చౌరస్తా: చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్‌లో దసరా, రావణాసురవధ ఉత్సవాలను ఏటా ప్రజలు ఘనంగా జరుపుంటున్నారని శాసన మండలి చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్ అన్నారు. భద్రకాళీ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తవాడ తోట మైదానంలో ఏర్పాటు చేసిన రావణవధలో ఆయన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎంపీ పసునూరి దయాకర్‌తో కలిసి పాల్గొనన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు సిరబోయిన రాజు, గౌరవ అధ్యక్షుడు దామెర సర్వేశ్, ఉపాధ్యక్షుడు నీలం రాజ్‌కిశోర్, ప్రధాన కార్యదర్శి చిప్ప వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, మావురపు విజయభాస్కర్‌రెడ్డి, ఆడెపు శ్రీనివాస్, ఆకుతో శిరీష్, యెలుగం శ్రీనివాస్ పాల్గొన్నారు. 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్ కాలనీలో బాలాజీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ వరదా వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జమ్మిపూజ నిర్వహించారు. అనంతరం రాత్రి రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. కాశీబుగ్గ చింతహరిజన వాడలో చిన్నారులు రావణవధ కార్యక్రమం నిర్వహించారు. తమ పాకెట్ మనీతో రావణుడి ప్రతిమను తయారు చేసి వధ నిర్వహించారు. వరంగల్ 27, 36 డివిజన్లలో ప్రజలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అబ్బనికుంటలోని మహేశ్వరాలయంలో (మైసమ్మ గుడి) ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



కాశీబుగ్గ: రావణవధ నిర్వహిస్తున్న పిల్లలు



చండీహోమంలో పాల్గొన్న భక్తులు

## ఘనంగా చండీహోమం

కాశీబుగ్గ, అక్టోబర్ 24: కాశీబుగ్గలోని ప్రసిద్ధిగాంచిన కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఘనంగా చండీహోమం నిర్వహించారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓరుగంటి కొమురయ్య, బొమ్మగాని కృష్ణమూర్తి, కుసుమ దయాసాగర్, కుంటపెల్లి ఉమాశంకర్, బండారి భాస్కర్, సారంగపాణి, ముడుతనపెల్లి సతీశ్, మామిడి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## సాయిబాబాకు సహస్ర దీపాలంకరణ

పోచమ్మమైదాన్, అక్టోబర్ 24: వరంగల్ దేశాయిపేటలోని శ్రీసాయిబాబా ఆలయంలో విజయదశమి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో కొలువైన అష్టలక్ష్మి, ఆంజనేయస్వామితోపాటు శ్రీరాజ రాజేశ్వరస్వామినికి భక్తులు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాత్రి ఏర్పాటు చేసిన సహస్ర దీపాలంకరణలో దీపాలు వెలిగించారు.



సాయిబాబా సన్నిధిలో దీపాలు వెలిగించిన భక్తులు



చెన్నారావుపేట: దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, భక్తులు



నెక్కొండ: దుర్గామాత శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

# కనులపండువగా శోభాయాత్ర



పోచమ్మమైదాన్: ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

పోచమ్మమైదాన్/గిర్మాజీపేట/చెన్నారావుపేట/కాశీబుగ్గ/నెక్కొండ/కరీమాబాద్, అక్టోబర్ 24: వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాల్లో తొమ్మిది రోజులపాటు కనులపండువగా నిర్వహించిన దేవీ శరన్నవరాత్రోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. కొత్తవాడలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో అర్చకుడు కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి ఉద్వాసన పూజ, శమీపూజ నిర్వహించి, భక్తులకు ప్రసాదం, శమీ పత్రి పంపిణీ చేశారు. వరంగల్ పిన్నవారివీధిలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహ నిమజ్జన ఊరేగింపులో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన పాల్గొన్నారు. చెన్నారావుపేటలోని సిద్ధేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి విగ్రహానికి నిమజ్జనోత్సవం నిర్వహించారు. 19వ డివిజన్ నర్సంపేటరోడ్డులోని కనకదుర్గామాత ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. నెక్కొండలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో దుర్గాదేవి శోభాయాత్రను కనులపండువగా నిర్వహించారు. మహంకాళి, మహాలక్ష్మి, సరస్వతీదేవి, దుర్గాంబిక తదితర రూపాల్లో తొమ్మిది రోజులపాటు అమ్మవారిని కొలిచిన భక్తులు దసరా రోజు రాజరాజేశ్వరిగా పూజలందించి ఉత్సవాలను ముగించారు. మహిళలు మంగళహారతులు, కోలాటాలతో నెక్కొండ పురవీధుల్లో ఊరేగించి చెరువులో నిమజ్జనం చేశారు. అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని ఉర్సు శివాంజనేయ దేవాస్థానంలో హిందూ ఉత్సవ సమితి, దుర్గా యూనిట్ ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనం నిర్వహించారు. 22 ఏళ్లుగా శరన్నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కరీమాబాద్: ఉర్సు శివాంజనేయ దేవస్థానంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు